బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా..

షాద్‌నగర్ : రాంనగర్ కాలనీలో ఓటు అభ్యర్థిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్, దూదిమెట్ల బాల్‌రాజ్, బీఆర్ఎస్ నాయకులు

- షాద్‌నగర్‌లో ప్రచారం చేసిన మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్
- ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి దూదిమెట్ల బాల్‌రాజ్‌యాదవ్
- వివిధ మండలాల్లో శ్రేణుల ప్రచారం

షాద్‌నగర్, మే2: బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఎంపీ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు దూసుకెళ్తున్నారు. మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఆరు మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేపట్టి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. గురువారం షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 2, 3, 14, 16, 21 వార్డుల్లో కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. చటాన్‌పల్లి, రాంనగర్ కాలనీలో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్, ఎంపీ ఎన్నికల ఇన్‌చార్జి దూదిమెట్ల బాల్‌రాజ్‌యాదవ్, కౌన్సిలర్లు బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజన్, కౌన్సిలర్లు శ్రీనివాస్‌గౌడ్, వెంకట్రాంరెడ్డి, శ్రీనివాసులు, నాయకులు నారాయణరెడ్డి, రాంబాల్‌నాయక్, రాజ్యలక్ష్మి, యుగేందర్, రవి యాదవ్, శేఖర్, శ్రీశైలం, పాండురంగారెడ్డి, శంకర్, కిషోర్, నర్సింహా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొందుర్గులో..

మండలంలోని పర్వాతాపూర్, పులుసుమామిడి, మహదేవ్‌పూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రాజేశ్‌పటేల్, నాయకులు రామకృష్ణల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్‌గౌడ్, యాదయ్య, అబ్దుల్‌కలాం, విజేందర్‌రెడ్డి, మానయ్య, రామచంద్రయ్య, రెడ్డి నర్సింహులు, రాజ రామేశ్వర్‌రెడ్డి, నజీర్, యాదయ్య, శేఖర్‌గౌడ్, సంజీవ, గణేశ్, గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొందుర్గు మండలం పర్వాతాపూర్ గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ నందివనపర్తి నూతన కమిటీ ఎన్నిక

నందివనపర్తి బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీశైలం

యాచారం, మే 2: మండలంలోని నందివనపర్తి గ్రామ బీఆర్ఎస్ నూతన కమిటీని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కర్నాటి రమేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఎన్నుకున్నారు. బీఆర్ఎస్ గ్రామ నూతన అధ్యక్షుడిగా కొండాపురం శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా యంజాల చంద్రకాంత్, ఉపాధ్యక్షుడిగా బర్ల శ్రీశైలం, కోశాధికారిగా గౌర శేఖర్, ప్రచార కార్యదర్శిగా బీరప్ప, సలహాదారులుగా వర్త్యావత్ రాజూనాయక్, మూడెడ్ల గోవర్ధన్‌రెడ్డి, గోగికార్ జాహంగీర్, యాంజాల యాదయ్య, సామ బాలకృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధగా యువజన సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. బీఆర్ఎస్ యువజన విభాగం నూతన కమిటీ అధ్యక్షుడిగా పందివంశీ, ప్రధాన కార్యదర్శిగా గడల క్రాంతి కిరణ్, ఉపాధ్యక్షుడిగా భాషమోని లింగం, ప్రచార కార్యదర్శిగా మూలి శివకుమార్, కోశాధికారిగా మూలి రాఖేశ్, సలహాదారులుగా పంది సురేష్, ముచ్చర్ల రాఖేశ్, యాంజాల్ వినోద్, ఎండీ. కుర్షిద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కాసానిని భారీ మెజార్టీతో గెలిపించాలి



షాబాద్: కుమ్మరిగూడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

షాబాద్, మే 2: షాబాద్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. గురువారం మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తేనే తెలంగాణకు న్యాయం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లి మండలంలో..

చేవెళ్ల ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని శంకర్‌పల్లి ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం శంకర్‌పల్లి మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లటౌన్ : చేవెళ్ల ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపునకు పార్టీ కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా కృషి చేయాలని చేవెళ్ల మండల మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ తెలిపారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కోసం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కారు గుర్తుకు ఓటు వేసి కాసానిని గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. కాంగ్రెస్ అమలు కాని హామీలను ఎండగడుతూ.. మరోసారి ప్రజలు మోసపోవద్దన్నారు. ఈ ప్రచారంలో చేవెళ్ల మండలం సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు శివారెడ్డి, ఎంపీటీసీ సత్యనారాయణచారి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రాములు, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్లు నర్సింహులు, గిరిధర్ రెడ్డి, బి.నర్సింహులు, డైరెక్టర్లు వెంకటేశ్, మహేశ్, కృష్ణ, నాయకులు శేఖర్‌రెడ్డి, పెంటారెడ్డి, వెంకటేశ్, శేఖర్, సత్తి, ఎల్లయ్య ఉన్నారు.

శంకర్‌పల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి

చేవెళ్లటౌన్: చేవెళ్లలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మాజీ ఎంపీపీ మంగళి బాల్‌రాజ్, పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్

మన్నె శ్రీనివాస్‌రెడ్డి గెలుపు తథ్యం

ఇన్ముల్‌నర్వలో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్

కొత్తూరు, మే 2: మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో మెన్న శ్రీనివాస్‌రెడ్డి గెలుపు తథ్యం అని కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్ అన్నారు. కొత్తూరు మండలంలోని ఇన్ముల్‌నర్వలో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమానికి కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్ హాజరై కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో కరెంటు కోతలు కనిపిస్తున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితులను చూశాక కాంగ్రెస్‌కు ఎందుకు ఓటు వేశామని ప్రజలు ఆలోచిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మెండెకృష్ణయాదవ్, కొత్తూరు మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, మాజీ సర్పంచ్‌లు మిట్టునాయక్, బ్యాగరి సత్తయ్య, నాయకులు దేవేందర్‌యాదవ్, ఎమ్మె సత్యనారాయణ, పెంటనోళ్ల యాదగిరి, విజయలక్ష్మి, జంగగళ్ల శివకుమార్, జంగయ్యయాదవ్, ఇంద్రసేనారెడ్డి, గోపాల్‌నాయక్, రవినాయక్ పాల్గొన్నారు.

బీజేపీ గెలిస్తే అంధకారమే

కొత్తూరు, మే 2: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ మళ్లీ గెలిస్తే అంధకారమే అని, దేశంలో భయంకర పరిస్థితులు తప్పవని ఎమ్మెల్యే వీర్లపల్లిశ శంకర్ అన్నారు. కొత్తూరు మండలంలోని గుడితండా, మల్లాపూర్, పెద్దగుట్ట తండాల్లో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డితో కలిసి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల, పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి , మాజీ సర్పంచ్‌లు ప్రభాకర్, స్వామి పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ముంజలు కొడుతూ.. తాటిచెట్టు పైనుంచి పడి వ్యక్తి మృతి

- వెంటనే ఆస్పత్రికి తరలించిన తండ్రి, తమ్ముడు
- తలకు గాయమవ్వడంతో మృతి

పెద్దఅంబర్‌పేట, మే 2: తాటి ముంజలు కొడుతూ చెట్టుపై నుంచి జారి పడి వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. నల్లగొండ జిల్లా చిన్న సూరారం గ్రామానికి చెందిన బండమీది నాగరాజు పనుల కోసం వచ్చి రెండేండ్లుగా అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని ఇనాంగూడ గ్రామంలో ఉంటున్నాడు. గురువారం ఉదయం నాగరాజు గ్రామ శివారు బ్రిలియంట్ కాలేజీ సమీపంలోని తాటి చెట్టుపై ముంజలు కొడుతూ ప్రమాదవశాత్తు జారి కింద పడ్డాడు. తల వెనుకభాగంలో బలమైన గాయాలయ్యాయి. అక్కడే ఉన్న నాగరాజు తండ్రి వెంకన్న, తమ్ముడు మహేశ్ గాయపడ్డ అతడిని సమీపంలోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే నాగరాజు మృతిచెందినట్టు నిర్ధారించారు. నాగరాజు తమ్ముడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నాగరాజుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ప్రవీణ్‌కుమార్

ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

ఆమనగల్లు, మే 2: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటమే లక్ష్యంగా పని చేస్తానని, కారు గుర్తుకు ఓటు వేసి మీ ప్రాంత బిడ్డను ఆశీర్వదించాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌తో కలిసి గురువారం ఆమనగల్లు, మాడ్గుల, ఇర్విన్ గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ అభ్యర్థిగా నాకు అవకాశం కల్పిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుంచుతానని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆచరణకు అమలు కాని హామీలను ఇచ్చి గద్దెనెక్కిందని, ఇప్పుడు ఆ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై రాజ్యాంగ విరుద్ధంగా మాట్లాడితే రేవంత్‌రెడ్డిపై ఎటువంటి నిషేధం విధించలేదన్నారు. కేసీఆర్ తెలంగాణ మాండలికంలో మాట్లాడితే ఆయనపై 48 గంటలు నిషేధం విధించడం అప్రజాస్వామికం అన్నారు. కేసీఆర్‌కు వస్తున్న ఆదరణను తట్టుకోలేక కాంగ్రెస్, బీజేపీ కుమ్ముక్కై ఇలాంటి పనులకు ఒడిగడుతున్నాయన్నారు. ర్యాలీలో తలకొండపల్లి జడ్పీటీసీ వెంకటేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, ఎంపీటీసీ సభ్యుడు జైపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శంకర్‌నాయక్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు రవితేజ, మాజీ సర్పంచ్ జంగయ్య గౌడ్, ప్రవాస భారతీయుడు శ్రీధర్ గోవింద్, నాయకులు మహేశ్, బద్దీరాజు పాల్గొన్నారు.

ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేద్దాం

సమావేశంలో మాట్లాడుతున్న రవికుమార్

కొత్తూరు, మే 2 : ఈ నెల 4న జరిగే ఛలో హైదరాబాద్ సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం ఇన్‌చార్జి రవికుమార్ అన్నారు. గురువారం సమావేశాన్ని జేపీ దర్గా వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఇందిరాపార్క్ వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నామని వివరించారు. షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన కోరారు. సమావేశంలో కో ఇన్‌చార్జి అశోక్, నాయకులు రామచద్రయ్య, ఆనంద్, శ్రీను పాల్గొన్నారు.

ఇంటింటికీ బీఆర్ఎస్

- క్యామ మల్లేశ్‌కు మద్దతుగా గులాబీ శ్రేణుల ప్రచారం
- కాంగ్రెస్, బీజేపీలను ఓడించాలి

ఇబ్రహీంపట్నం, మే 2 : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆకుల యాదగిరి, భరత్‌కుమార్, రాజ్‌కుమార్, అరవింద్, జగన్, జంగయ్య పాల్గొన్నారు.

నల్లవెల్లిలో..

యాచారం : మండలంలోని నల్లవెల్లి గ్రామంలో భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని ప్రజలకు వివరించారు. బీజేపీకి ఓటేస్తే దేశాన్ని ఆగమాగం చేయడం ఖాయమని తెలిపారు. పార్లమెంట్‌లో తెలంగాణ వాణి వినిపించాలంటే బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో యాదయ్య గౌడ్, రాములు, రవిగౌడ్, యాదయ్య, లక్ష్మీపతి తదితరులున్నారు.

మంచాల : ఆరుట్లలో క్యామ మల్లేశ్‌కు ఓటు వేయాలంటూ ప్రచారం నిర్వహిస్తున్న ఆయన కూతురు ఆరోని, నాయకులు

ఆరుట్లలో..

మంచాల : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి , బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని క్యామ ఆరోని అన్నారు. గురువారం మండలంలోని ఆరుట్ల గ్రామంలో అభ్యర్థి కూతురు క్యామ ఆరోని మండల నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చీరాల రమేశ్ , నాయకులు మొద్దు సికిందర్‌రెడ్డి, చిందం రఘుపతి, మాడ్గుల కృష్ణ, కందాల శ్రీశైలం, పూన్నం రాము, సుకన్య, చిందం జంగయ్య, మంకు వినోద్, లాలాగారి జంగయ్య, రావుల చంద్రయ్య, గడ్డం అశోక్, శ్రీశైలం, బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో..

యాచారం మండలం నల్లవెల్లిలో ..

బీఆర్ఎస్ హయాంలో తండాలకు పెద్దపీట

గిరిజనుల ర్యాలీలో పాల్గొన్న జడ్పీటీసీ దశరథ్‌నాయక్, నాయకులు

కడ్తాల్, మే 2: గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి, గిరిజనుల కలను సాకారం చేసిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కే దక్కుతుందని జడ్పీటీసీ దశరథ్ నాయక్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలో నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా గిరిజనులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ.. .తండాలకు రూ.వేల కోట్లతో బీటీ రోడ్లు, అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా మార్చడం జరిగిందని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కి బుద్ధి చెప్పాలన్నారు. ప్రశ్నించే గొంతుక, విద్యావంతుడైన ఆర్ఎస్పీని గెలిపించుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అంతకు ముందు బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్ గుప్తా, ఎంపీటీసీలు లచ్చిరాంనాయక్, మంజుల, పీఏసీఎస్ డైరెక్టర్ సేవ్యానాయక్, మాజీ సర్పంచ్‌లు హరిచంద్‌నాయక్, లోకేశ్ నాయక్, లక్ష్మీనర్సింహారెడ్డి, నాయకులు పంతూనాయక్, రమేశ్‌నాయక్, సాయిలు, హర్యానాయక్, పాండునాయక్, రాములునాయక్, గిరిజనులు పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్‌లో ముగిసిన క్రికెట్ పోటీలు

అబ్దుల్లాపూర్‌మెట్, మే 2 : మండల కేంద్రంలో నెల రోజులుగా జరుగుతున్న క్రికెట్ పోటీలు బహుమతుల ప్రదానంతో బుధవారం రాత్రి ముగిశాయి. అబ్దుల్లాపూర్‌మెట్ జట్టు మొదటి స్థానంలో నిలువగా, రెండవ స్థానంలో హయత్‌నగర్ జట్టు నిలిచింది. మొదటి బహుమతి రూ. లక్ష దాత ఎంపీపీ బుర్ర రేఖ-మహేందర్‌గౌడ్ దంపతులు మొదటి స్థానంలో నిలిచిన అబ్దుల్లాపూర్‌మెట్ జట్టుకు అందజేశారు. రెండవ బహుమతి రూ. 50 వేలను దాత ఎండీ రాషద్ ద్వితీయ స్థానం జట్టుకు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొలన్ శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ-2 తాటిపల్లి సౌమ్య, లష్కర్‌గూడ ఎంపీటీసీ సీక సాయికుమార్‌గౌడ్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్‌పాషా, నాయకులు బుర్ర దాస్‌గౌడ్, బుర్ర చంద్రంగౌడ్, ఎం శ్రీశైలం గౌడ్, ఎండీ నసీరుద్దీన్ పాల్గొన్నారు.

నర్సరీలను సక్రమంగా నిర్వహించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో వెంకయ్య

షాబాద్, మే 2: గ్రామాల్లో హరితహారం నర్సరీలను సక్రమంగా నిర్వహించాలని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ప్లాంటేషన్, ఉపాధిహామీ పనులపై పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో అన్ని నర్సరీల్లో వందశాతం మొక్కలు వచ్చే విధంగా ఉండాలని, రోజుకు రెండుసార్లు నీళ్లు పట్టాలని చెప్పారు. షిఫ్టింగ్, గ్రేడింగ్ చేయాలని, కలుపు మొక్కలను ఎప్పటికప్పుడూ తొలగించాలని సూచించారు. సమావేశంలో ఏపీవో నాగభూషణం, ప్లాంటేషన్ సూపర్‌వైజర్ రాంచందర్, కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి చెక్కు అందజేత



అబ్దుల్లాపూర్‌మెట్, మే 2 : బాటసింగారం రైతు సేవా సహకార సంఘంలో సభ్యురాలైన కుత్బుల్లాపూర్ గ్రామానికి చెందిన కూతాడి పోచమ్మ 2023న మరణించింది. ఆమె భర్త రాములుకు మండల కేంద్రనంలోని సంఘం ప్రధాన కార్యాలయంలో గురువారం చేగూరి భరత్‌కుమార్ యాదవ్ రూ. 25వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు మేకల రాములు, బిజిలి బాలనర్సయ్య, మేనేజర్ ఐలేష్‌యాదవ్ పాల్గొన్నారు.

సేవాదళ్ సెక్రటరీగా నర్సింగరావు

పెద్దఅంబర్‌పేట, మే 2: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర సెక్రటరీగా పెద్దఅంబర్‌పేటకు చెందిన దాసరి నర్సింగరావు నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నుంచి నియామకపత్రం అందుకున్నారు.